క్లుప్తంగా

డీఎస్పీ విచారణ



విచారణ చేస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి

బోయినపల్లి: ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదుపై మంగళ వారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి విచారణ నిర్వహించారు. మల్కాపూర్‌కు చెందిన లక్ష్మ ణ్‌ను ఇదే గ్రామానికి చెందిన భూమయ్య దారి విషయంలో కులంపేరుతో దూషించారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డీఎస్పీ సాక్షులను విచారించారు. ఎస్సై పృథ్వీధర్, హెడ్‌కానిస్టేబుల్ సత్తయ్య ఉన్నారు.

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

వీర్నపల్లి: మండలంలోని బంజరు, మద్దిమల్ల, వన్‌పల్లి గ్రామాల్లో మంగళవారం సిరిసిల్ల డీఎస్ప చంద్రశేఖర్ రెడ్డి అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కుల బహిష్కరణ, ఎస్సీ, ఎస్టీ కేసులు, కొత్త చట్టాలపై అవగాహన, క్రిమినల్ కేసులు, కోర్టులలో పెండింగ్ ఉన్న కేసుల్లో కుల సంఘాలు, పెద్ద మనుషుల బల వంతంగా పంచాయతీలు పెట్టొద్దన్నారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అల వాటు పడొద్దన్నారు. ఎస్సై రమేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయాలి



సమావేశానికి హాజరైన కార్యదర్శులు

తంగళ్లపల్లి: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పను లను పూర్తిచేయాలని ఎంపీడీవో జోగం రాజు అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో మంగళవారం గ్రామపంచాయతీ కార్యద ర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలన్నారు. త్వర లో చేయనున్న సోషల్ ఆడిట్‌కు సంబంధించి రికార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో జోగం రాజు, పంచాయతీ కార్యదర్శులు, కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెం ట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

1న చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 117మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరైనట్లు తహసీల్దార్ రామచంద్రం తెలి పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మండలానికి 110 కల్యాణలక్ష్మి, 7 షాదీ ము బారక్ చెక్కులు వచ్చాయన్నారు. జూలై 1న లక్ష్మీ మల్లారెడ్డి కన్వెన్షన్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పం పిణీ చేయనున్నట్లు చెప్పారు.

178 కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు

తంగళ్లపల్లి: మండలవ్యాప్తంగా 178 కల్యాణల క్ష్మి చెక్కులు మంజూరైనట్లు ఎంపీపీ మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల తెలిపారు. జూలై 1న చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట: మండలంలోని ధర్మారం ఎస్సీ హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు వార్డెన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ వసతి గృహంలో ఆరు నుంచి పదో తరగతి వరకు వం దమంది విద్యార్థులకు సరిపడా సొంత భవనం ఉందని, ఇప్పటికే వసతి గృహంలో 55 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. మరో 45 మంది చేరేందుకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల వారు పాసుపోర్టు సైజ్ ఫొటోలతో పాటు ధ్రువీకరణ జిరాక్స్ ప్రతులతో జిల్లాలోని ఏ మండలానికి చెందిన విద్యార్థులైనా వసతి గృ హంలో చేరేందుకు అవకాశం ఉందన్నారు.

బాధ్యతల స్వీకరణ

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీ గ్రేడ్‌-1 పంచాయతీ కార్యదర్శిగా రమేశ్ మంగ ళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కార్యదర్శి రాజు దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో నకిలీ రసీదు బుక్కులు, ఇళ్ల నిర్మాణాల అనుమ తుల్లో అవినీతి, పన్నుల వసూళ్లలో అక్రమా లపై అనేక ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సెలవులో ఉన్న బిల్ కలెక్టర్‌ను బదిలీ చేయడం, కార్యదర్శి సెలవులో వెళ్లడంతో కార్యాలయంలో అధికారులు కరువ య్యారు. దీంతో గ్రేడ్‌-1 పంచాయతీ కార్యద ర్శిగా రమేశ్‌ను నియమిస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేయగా, ఆయన బాధ్యతలు చేపట్టారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

బోయినపల్లి: మండలకేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానికంగా డిగ్రీ కళాశాల లేకపోవడం తో ఎంతోమంది పేద విద్యార్థులు దూర ప్రాం తాలకు వెళ్లలేక చదువు మానేస్తున్నారని, ప్రభు త్వం, స్థానిక నాయకులు కళా శాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

గుంతల రోడ్డుతో అవస్థలు



తంగళ్లపల్లి నుంచి లక్ష్మీపూర్ వెళ్లే రోడ్డు



రోడ్డుపై భారీ గుంతలు

- అధ్వానంగా తంగళ్లపల్లి - ఇల్లంతకుంట రోడ్డు
- ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

తంగళ్లపల్లి: గుంతలరోడ్లతో ప్రయాణం నరకప్రా యంగా మారింది. తంగళ్లపల్లి-ఇల్లంతకుంట రోడ్డు అధ్వానంగా మారడంతో ఈ రోడ్డు గుండా వెళ్లాలం టేనే ప్రయాణికులు జంకుతున్నారు. అయితే అత్యవ సర పరిస్థితుల్లో మాత్రం ఈ రోడ్డుపై ప్రయాణిం చడం ఇబ్బందిగా మారిందని వాహనదారులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో ఇటీవల రోడ్డుపై పలువురు ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి గాయాలపాలయ్యారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు మాత్రం అటుగా కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలున్నాయి. అర కిలోమీటర్ దూరం లో దాదాపు అరవైకిపైగా గుంతల ఉన్నాయని వాహ నదారులు వాపోతున్నారు.

సర్కస్ ఫీట్లు చెయ్యాల్సిందే..

ఈ రోడ్డుపై గుంతలు ఎక్కువగా దారి ఇరుకుగా ఉం డడంతో ద్విచక్రవాహనదారులు తమ వాహనాలను అటు ఇటు తిప్పుతూ సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోం ది. ఎదురుగా వాహనాలు వస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. గత రెండేళ్లుగా రోడ్డుపై గుంతలుగా ఉన్నా అధికారులెవరూ పట్టించు కోవడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. మర మ్మతులు చేపడితే ఇబ్బందులు తొలగేవని వాహన దారులు వాపోతున్నారు.

వర్షం పడితే తిప్పలే..

వర్షాకాలంలో గుంతలమయమైన రోడ్డు గుండా వెళ్తే మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశా లున్నాయి. వర్షం పడితే రోడ్డు కనిపించకపోవడంతో పాటు వాహనదారులు అదుపుతప్పి గుంతల్లో పడు తున్నారు. రోడ్డుపై నీరు నిలవడంతో ద్విచక్రవాహ నాలతోపాటు కార్లు, భారీ వాహనాలు సైతం ప్రమా దాలు జరిగే పరిస్థితి నెలకొంది. కాబట్టి ఈ రోడ్డు వెంట ప్రయాణించే వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి లేదా ప్రత్యామ్నాయంగా తాడూర్ గ్రామం గుండా ప్రయాణిస్తే క్షేమం.

మరమ్మతులు చేపట్టాలి



గ్రామం నుంచి తంగళ్లపల్లి వెళ్లడానికి ఇది తక్కువ దూరం కలిగిన రోడ్డు. కానీ ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిం చాలంటే భారీ గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. అధికారులు పట్టించుకొని రోడ్డు మరమ్మతు లను త్వరగా చేపట్టాలి.

– ఆరెపల్లి బాలు, లక్ష్మీపూర్

ఇబ్బందిగా ఉంది



తంగళ్లపల్లి-ఇల్లంతకుంట రోడ్డులో ప్రయాణం సాగిం చాలంటే ఇబ్బందిగా ఉంది. లక్ష్మీపూర్ గుండా ప్రయాణిం చి ఇప్పటికే చాలామంది వాహనదారులు నడుము నొప్పి తో బాధపడుతున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తీర్చాలి.

– నాయిని వేణు, వాహనదారుడు

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మర్రిపల్లిలో అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేటలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

వేములవాడరూరల్: గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ సూచించారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లిలో మంగళవారం రాత్రి మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా బం గారు భవిష్యత్ ఎంచుకోవాలన్నారు. కార్యక్రమం లో ఎస్సై మారుతి, గ్రామ యువకులు, పెద్దలు, కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: యువత, విద్యార్థులు మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ క్యా తం సత్య నారాయణ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మాదకద్ర వ్యాల నిరోధక కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థు లు బాల్యం నుంచే మంచి క్రమశిక్షణ అలవర్చు కోవాలన్నారు. యువతపైనే దేశ భవిష్యత్ ఆధార పడి ఉందని, కష్టపడి ఉన్నతస్థాయికి ఎదగాల న్నారు. సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేని పర్శరాములు, అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, కవిత, సీరటి విష్ణు, ప్రసాద్, గీత, ప్రవళ్లిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పెద్దఎత్తున పాల్గొనాలి

బోయినపల్లి: మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎస్సై పృథ్వీధర్ ఒక ప్రకటన లో తెలిపారు. హైస్కూల్ మైదానం నుంచి ఉదయం 9 గంటలకు ప్రారంభం అయ్యే ర్యాలీలో యువకు లు పెద్దమొత్తంలో పాల్గొనాలని ఎస్సై కోరారు.

వీర్నపల్లి: మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సం దర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ నుంచి హనుమాన్ ఆలయం వరకు నిర్వహించే ర్యాలీలో యువకులు, విద్యార్థులు, మేధావులు ప్రజాప్రతిని ధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

స్పీకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మంగళవారం హైదరాబాద్‌లో కలిసినట్లు కాం గ్రెస్ నాయకులు మిడిదొడ్డి భాను, ఎదునూరి భాను తెలిపారు. స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానించామని పేర్కొన్నారు.

నియామకం



నియామకపత్రం అందిస్తున్న హరీశ్

బోయినపల్లి : బీజేవైఎం మండల ప్రధాన కార్యద ర్శిగా మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన సూదుల సాయికుమార్‌ను నియమిస్తున్నట్లు మం డల అధ్యక్షుడు కొనుకటి హరీశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహక రించిన మండల అధ్యక్షుడు హరీశ్‌కు సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

తక్షణమే పోస్టులు భర్తీ చేయాలి

వీర్నపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో జరుగు తున్న బదిలీ, పదోన్నతుల్లో భాగంగా ఉపాధ్యా యులు జాయిన్ కాకుండా మిగిలిన పోస్టులను వెం టనే భర్తీ చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) జిల్లా కార్య దర్శి జి. తిరుపతి జాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. కొంత మంది ఉపాధ్యాయులు రెండుమూడు సబ్జె క్టుల పదోన్నతులకు ఎంపిక అయ్యారని, వారు కోరుకున్న సబ్జెక్టును మినహాయించి, మిగతా సబ్జె క్టుల్లో వారి పేర్లను తొలగించి ఇతర ఉపాధ్యాయు లతో భర్తీ చేయాలన్నారు. ఈ షెడ్యూల్‌లోనే భర్తీ కానీ పోస్టుల వివరాలు సేకరించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వ్యక్తి ఆచూకీ లభ్యం

చందుర్తి: ఇంట్లో గొడవల నేపథ్యంలో ఇంటినుంచి వెళ్లిన ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. మండలంలోని కొత్తపేటకు చెందిన పిట్టల శంకర్ కుటుంబ సభ్యులతో ఆదివారం గొడ వపడి ఇంట్లోంచి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం తెలిసిన చోటల్లా ఆచూకీ కోసం గాలిం చినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫి ర్యాదు చేశారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పో లీసులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ బస్టాండ్ ప్రాంతంలో శంకర్ ఉన్నట్లు గుర్తించి తీసుకువచ్చా రు. మంగళవారం వారి కుటుంబ సభ్యులకు ఎ స్సై శ్రీకాంత్ అప్పగించారు. ఈ సందర్భంగా సి బ్బం దిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

అభివృద్ధిని చూసే కాంగ్రెస్‌లో చేరికలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో జగిత్యాల ఎమ్మె ల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేయడం విడ్డూరంగా ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళ వారం వారు మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది ఎమ్మెల్యేలను అప్పటి టీఆర్ ఎస్ పార్టీలో కలుపుకోని సీఎల్పీని విలీనం చేసు కున్న సంగతి ఆ పార్టీ నాయకులు మర్చిపోయార న్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలను చూసి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నారన్నారు. నాయకులు గౌస్, రాజేందర్, రాం రెడ్డి, రఫీక్, చెన్ని బాబు,తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఎల్లారెడ్డిపేట: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల మృతిచెందగా మంగ ళవారం సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి హైదరాబాద్‌లోని అల్వాల్ పంచశీలకాలనీలో ఆయనను పరామర్శించారు. ఇక్కడ మిత్ర యూత్ సభ్యులు చెట్కూరి తిరుపతిరెడ్డి, స్వామిగౌడ్, కోడి మోజు దేవేందర్, శ్యామంతుల అనిల్ ఉన్నారు.

గాయపడిన వ్యక్తికి..

మండలకేంద్రానికి చెందిన బాద రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి, సిరిసిల్ల ఏరియా ఆస్ప త్రిలో చికిత్స పొందుతుండగా పలువురు నాయకు లు మంగళవారం పరామర్శించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, నంది కిషన్ తదితరులు పరామర్శించారు.

వేములవాడ: వేములవాడ పట్టణానికి చెందిన ఎడ్ల మహేశ్ అనారోగ్యంతో మంగళవారం మృతిచెం దాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

విజయవంతం చేయండి

వీర్నపల్లి: లంబాడీ హక్కుల పోరాట సమితి ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా జూలై 1న హైద రాబాద్‌లో జాతీయ గోర్ బంజారా సమ్మేళనాన్ని సమితి వ్యవస్థాప అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు భూక్య గజన్‌లాల్ తెలిపారు. సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పశువైద్య శిబిరం

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద పశువైద్య శిబిరం నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెం ట్ రాములు, బయాఫ్ అసిస్టెంట్లు సాగర్, మహేశ్ పశువులకు గాలికుంటు వ్యాధి, జబ్బువాపు వ్యాధు లకు చికిత్స అందించారు. అగ్రహారం డెయిరీ మేనే జర్ రవి, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, డెయిరీ స్థానిక చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి, కార్యదర్శి రాజు, రావులపెల్లి వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

ముస్తాబాద్: ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ సురేశ్ హెచ్చరించారు. మండ లకేంద్రంలో మంగళవారం తహసీల్దార్ మాట్లా డుతూ రామలక్ష్మణపల్లె, ఆవునూర్ గ్రామాల నుం చి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని వచ్చినట్లు తెలిపారు. వారంలో మూడు రోజులపాటు టోకెన్లు ఇవ్వనున్నట్లు, అయినా కొందరు రాత్రివేళల్లో ఇసుక త రలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై స్మగ్లర్లు దాడి చేయడం సరికాదన్నారు. రెవెన్యూలో సరైన సి బ్బం ది క్షేత్రస్థాయిలో లేకపోవడంతో ఇ బ్బందులు ఎదు రవుతున్నాయని పేర్కొన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

చందుర్తి: వన్యప్రాణులను వేటాడుతున్న కోనరావు పేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెం దిన బత్తుల రాజయ్య (20)ను మంగళవారం అరెస్టు చేసి తహసీల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. చందుర్తి మండలంలో కొ ద్దిరోజులుగా వన్య ప్రాణులను వేటాడుతున్నారన్న సమాచారంతో రాజయ్యను పట్టుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

వేములవాడరూరల్: రేషన్ బియ్యాన్ని అక్ర మంగా తరలిస్తుండగా వేములవాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కొడి మ్యాల నుంచి రుద్రంగికి 23 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా వేముల వాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి వద్ద పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని తరలి స్తున్న రుద్రంగికి చెందిన కల్లె ఎల్లయ్యపై కేసు న మోదు చేసినట్లు రూరల్ ఎస్సై మారుతి పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం లో మంగళవా రం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలకు జరిమానా విధించారు. ఎస్సై ర మాకాంత్ మాట్లాడుతూ వాహనదారులు రో డ్డు భద్ర తా నియమాలు పాటిం చాలన్నారు. ఏఎస్సై కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ పాలన అప్రజాస్వామికం



మాట్లాడుతున్న విఠల్

సిరిసిల్లటౌన్: గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ విధిం చిన ఎమర్జెన్సీ పాలన అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్. విఠల్ అన్నారు. మంగళవారం నిర్వహించిన జిల్లా కార్యకర్తల సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. దేశంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులపై బీజేపీ కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మన్ ఆడెపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్‌యాదవ్, కొండ నరేశ్, అంజన్న తదిత రులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సత్కరించిన కవులు



కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు బొకే అందజేస్తున్న కవులు

సిరిసిల్లకల్చరల్: మానేరు రచయితల సంఘం ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. మారసం గత మూడు దశాబ్దాలుగా జిల్లాలో నిర్వహిస్తున్న సాహిత్య కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. బాలల్లో పఠనాసక్తిని పెంచేందుకు నిర్వహిస్తున్న కార్యశాలల గురించి ప్రస్తావించారు. సమాజానికి హితం చేకూర్చే సాహిత్య కార్యక్రమాలను ప్రోత్స హించాలని విన్నవించారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. స్పందించిన కలెక్టర్ కవు లు విజ్ఞాపనకు అనువుగా సాహిత్య విస్తరణకు సహ కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మారసం ప్రతినిధులు ఎలగొండ రవి, బూర దేవానందం, అంకారపు రవి, గుండెల్లి వంశీ, ఎండీ ఆఫీజ్ తదిత రులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



చందుర్తి : క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చందుర్తి: రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని హర్షిస్తూ మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు చింత పంటి రామస్వామి ఆధ్వర్యంలో సీఎం రేవెంత్‌రెడ్డి చిత్రపటానికి, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లింగారెడ్డి, సనుగుల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ముకుందరెడ్డి, నాయకులు ప్రభాకర్, దూది శ్రీనివాస్‌రెడ్డి, రవీంద ర్‌రెడ్డి, లక్ష్మీరాజం, సత్తయ్య, చంద్రం, నారాయణ, లింగంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏక కాలంలో మాఫీ చేయనున్నట్లు మంత్రివర్గం ఆమో దించి ప్రకటించడంతో ఇల్లంతకుంట కాంగ్రెస్ మం డల నాయకులు, రైతులు మండలకేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, మాన కొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఐరెడ్డి సురేందర్ రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు ప్రసాద్, నాయ కులు బాలపోచయ్య, ఎండీ. జమాల్, రాజలింగం, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి నిర్మల హైస్కూల్‌లో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం వేములవాడ అర్బన్, రూరల్ మండలస్థాయి ఎంపిక పోటీలను మంగళ వారం నిర్వహించారు. ఈ పోటీలకు 40 మంది నాలుగో తరగతి విద్యార్థులు హాజరుకాగా అందు లో వేములవాడ అర్బన్ 10 మంది, వేములవాడ రూరల్ 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పీటీ హమీద్ తెలిపారు. వీరు జిల్లాస్థాయిలో జరిగే పోటీ ల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీటీ లు రవీందర్, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొ న్నారు.



వర్షాలు కురవాలని..

సిరిసిల్లటౌన్: వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు పాడిపంటలతో తులతూగాలని కాంక్షిస్తూ సిరిసి ల్ల వెంకంపేట హనుమాన్ ఆలయంలో మంగళవారం జలాభిషేకం చేశారు. స్థానిక 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆంజనేయ స్వామి, పోచమ్మ ఆలయాల్లో దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. గడ్డం వెంకటేశ్, కొక్కుల నర్సయ్య, బొల్లి అంబదాసు, అంబాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విధులు నిర్వర్తించేదెలా ?



కోనరావుపేటలోని సెస్ కార్యాలయం

- శిథిలావస్థలో సెస్ కార్యాలయం
- ఇబ్బంది పడుతున్న నియోగదారులు, సిబ్బంది

కోనరావుపేట: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల సెస్ వినియోగదారులకు సేవలందించేం దుకు నిర్మించిన సేవా భవన్ శిథిలావస్థకు చేరుకుం ది. వర్షాలకు కార్యాలయ గోడలు తడుస్తుండటంతో వినియోగదారులు, సిబ్బంది ఇబ్బంది పడుతు న్నారు. మండలకేంద్రంలో 1986 డిసెంబర్10 న సెస్ సేవాసభ్యుల సదన్‌కు అప్పటి ఎమ్మెల్యే సి. ఆనంధరావు, డైరెక్టర్ సీహెచ్ వేంకటేశ్వర్‌రావు ప్రారంభించారు. దాదాపు 37 ఏళ్లక్రితం నిర్మించిన భవనాన్నే ఇప్పటివరకు కొనసాగిస్తున్నారు. అప్పటి నుంచి ఈ భవనానికి ఎలాంటి మరమ్మతులు చేప ట్టకపోవడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతోంది. వర్షాలు కురిసినప్పుడు గోడలు తడుస్తున్నాయి. సెస్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది విధు లకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కార్యాలయం లో ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు విధులు నిర్వ ర్తిస్తున్నారు. విద్యుత్, విద్యుత్ బిల్లులు, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు తదితర విద్యుత్ సంబంధిత పను లన్నీ ఇదే కార్యాలయంలో చేస్తుంటారు. కోనరావు పేట, చుట్టుపక్కల గ్రామాల వినియోగదారులు ఇక్కడికి వచ్చి బకాయిలు చెల్లిస్తుంటారు. మండల కేంద్రంలో శిథిలమవుతున్న కార్యాలయం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని వినియోగదారులు కోరుతున్నారు.